# India protests announcement of Elections in "Gilgit - Baltistan"

September 29, 2020

# "గిల్గిత్ బాల్టిస్థాన్"లో ఎన్నికల ప్రకటనపై నిరసన వ్యక్తం చేసిన భారత్

సెప్టెంబర్ 29, 2020

"గిల్గిత్-బాల్టిస్థాన్"గా పిలవబడే ప్రాంత లెజిస్లేటివ్ అసెంబ్లీకి నవంబర్ 15, 2020న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారంటూ వార్తలు వచ్చిన విషయాన్ని మనం చూశాం. ఈ అంశంపై పాకిస్థాన్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తీవ్ర నిరసనను తెలియజేసింది. అలాగే 1947నాటి విలీన ధర్మం ప్రకారం గిల్గిత్ మరియు బాల్టిస్థాన్‌గా పలవబడే ప్రాంతాలతో సహా కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్ము అండ్ కాశ్మీర్ మరియు లద్దాఖ్‌లు భారత్‌లో అంతర్భాగాలని పునరుద్ఘాటించింది. పాకిస్థాన్ అక్రమంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాలపై పాకిస్థాన్ ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదు.

"గిల్గిత్-బాల్టిస్థాన్ (ఎన్నికలు మరియు ఆపద్ధర్మ ప్రభుత్వం) సవరణ ఆదేశం 2020"గా పిలవబడుతున్నటు వంటి ఇటీవలి చర్యలు మరియు అక్రమంగా అలాగే బలవంతంగా ఆక్రమించుకున్న తన అధీనంలోని ప్రాంతాల్లో స్థితిగతులను మార్చడానికి పాకిస్థాన్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను కూడా భారత ప్రభుత్వం పూర్తిగా తిరస్కరించింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్మూ అండ్ కాశ్మీర్ మరియు లద్దాఖ్‌లలో అక్రమంగా ఆక్రమించుకున్న భాగాలను కానీ, అదేవిధంగా గడిచిన ఏడు దశాబ్దాలుగా పాకిస్థాన్ ఆక్రమిత భూభాగాల్లో నివశిస్తున్న ప్రజల స్వేచ్ఛను హరించడం ఇంకా వారిని పీడించడం, మానవ హక్కుల ఉల్లంఘనలను ఇలాంటి చర్యలు ఏమాత్రం దాచిపెట్టలేవు. ఇవన్నీ కూడా తన అక్రమ ఆక్రమణను మభ్యపెట్టడానికి చేస్తున్న మసిపూసే చర్యలు. తాను అక్రమంగా ఆక్రమించుకున్న ప్రాంతాలన్నింటి నుంచీ వైదొలగాలని పాకిస్థాన్‌కు మేము సూచిస్తున్నాం.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 29, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.